మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 30 ఆగస్టు 2024 పేజీలు 8

# తప్పు ఎవరిది ?

- క్రిష్టియన్‌పల్లిలో పేదల ఇళ్లు కూల్చివేత
- సర్వే నెంబర్ 523లో 75 నిర్మాణాలు నేలమట్టం
- రాత్రి నుండి తెల్లవారుజాము వరకు కూల్చివేత
- హైడ్రా తరహా చర్యలతో పాలమూరులో ఉద్రిక్తత, హైరాన



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా కట్టడాలు చేపట్టిన స్థలాల్లో ఇండ్లు, నిర్మాణాలు కూల్చివేతలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం హైదరాబాద్ నగరమే కాకుండా జిల్లా కేంద్రాల్లో కూడా హైడ్రా తరహ చర్యలు చేపట్టడంతో ప్రజల్లో భయందోళన నెలకొంది. జిల్లా కేంద్రంలోని 10వ మూన్సిపాల్ వార్డు పరిధిలో క్రిష్టియన్ పల్లి సర్వే నెంబర్ 523లో మున్సిపాల్ రెవిన్యూ అధికారులు పెద్ద ఎత్తున కూల్చివేయడం చర్చనియాంశంగా మారింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. క్రిష్టియన్‌పల్లి లోని ఆదర్శనగర్‌లో అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న షెడ్లు కట్టుకున్న దాదాపు 75 మంది ఇండ్లను ఉన్నపలంగా కూల్చివేయడంతో వారు నిరాస్రయులు అయ్యారు. బుధవారం రాత్రి 2 గంటల నుండి ప్రారంభం అయిన కూల్చివేతలో గురువారం తెల్లవారుజాము వరకు కొనసాగింది. అధికారులు పోలీసుల సహకారంతో పెద్ద ఎత్తున బుల్డోజర్లు తీసుకొచ్చి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే ఇండ్లను, షెడ్లను తొలిగించడంతో బాదితులు బోరున విలపించారు.



***మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సందర్శన..***

పేదల ఇండ్లు కూల్చివేశారు అని విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డా॥ వి. శ్రీనివాస్‌గౌడ్ హుటా హుటీన ఆదర్శనగర్ కాలనిని సందర్శించారు. తాము నివాసం ఉంటున్నప్పటికి అధికారులు రాత్రి సమయంలో బయటికి పిలిచి ఇండ్లు కూలగొట్టారు అని శ్రీనివాస్‌గౌడ్ ముందు వాపోయారు. వికలాంగుల అంధుల ఇండ్లను కూడా వదలకుండా కూలగొట్టారు అని ఆయన మండి పడ్డారు. ప్రత్యమ్నాయ చర్యలు లేకుండా అధికారుల చర్యలు దారుణం అన్నారు. పేదలకు నివాసం ఉండేందుకు వసతి కల్పించాలి. భోజన సదుపాయం కల్పించాలి. వారికి న్యాయం జరగాలి. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో వెంటనే స్పందించాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు.

2లో





# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల కొరకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సిబ్బందిని సంసిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సి. పార్థసారథి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, డీపీఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ, వచ్చే నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముందుగా మూడు దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనంతరం ఎంపీటీసీ, జెడ్పిటీసీ ఎన్నికలు, చివరగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పకడ్బందీగా దృష్టిని కేంద్రీకరించాలని, జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లు ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. శాసనసభ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, పార్టీలకు అతీతంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు సున్నితత్వంతో కూడుకుని ఉంటాయని, ఏమాత్రం అజాగ్రత్తకు తావివ్వకుండా, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు

మిగతా 2లో

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పేదింటి ఆడపడుచులకు అండగా నిలిచిన నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్దకల్ మండల పరిధిలోని వివిధ గ్రామంలోని సంబంధించిన 243 మందికి కళ్యాణ లక్ష్మి / షాదీమూరక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను గత ఎన్నికలలో ఆశీర్వదించి మరొక్కసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల తర్వాత కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. గద్వాల నియోజకవర్గం అన్ని రంగాలలో రాష్ట్రంలో నెంబర్‌వన్ స్థానంలో ఉండేవిధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కొందరు కళ్యాణ లక్ష్మి చెక్కులు రావు అని ప్రజలకు అపోహ కల్పిస్తున్నారు.. అలాంటివి ఏమీ లేవు ప్రతి ఒక్కరు కళ్యాణ లక్ష్మి చెక్కులకు నమోదు చేసుకోవాలి, ప్రతి ఒక్క మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీమూరక్ చెక్కులను అందిస్తామని అన్నారు. కళ్యాణలక్ష్మి డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి , పిఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, సత్యం రెడ్డి, సీతారాం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విక్రమ సింహారెడ్డి, చక్రధర్ రెడ్డి, సింగిల్ విండో వైఎస్ చైర్మన్ విష్ణు, నాయకులు అజయ్, తూం కృష్ణ రెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ రెడ్డి, వెంకటన్న, వెంకటేశ్వర్ రెడ్డి, భరత్ రెడ్డి, నారాయణ, సవారన్న, శివరాం రెడ్డి, యాకోబు, ఆంజనేయులు, పురుషోత్తం రెడ్డి, జీవన్ రెడ్డి, జయరాం, ప్రతాప్, వీరేష్ నాయక్, రాధాకృష్ణారెడ్డి, సుధాకర్ గౌడ్, ఎల్లప్ప, శివారెడ్డి, నరేందర్ మధు నాయకి, వెంకటేశ్వర్ రెడ్డి, శేషాద్రి నాయుడు, రంజిత్, మహేష్, ప్రవీణ్, వీరేష్, తిమ్మారెడ్డి, నర్సింహులు, శివ, బద్రి, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే రోగుల నుండి

# ఇష్టారీతిన ఫీజులు వసూలు చేయొద్దు

**- తప్పనిసరి అయితే తప్ప గర్భిణీలకు సిజేరియన్ చేయొద్దు**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధి లక్షణాలతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రికి వస్తే తప్పకుండా రక్త నమూనాలను ఎలిజా పరీక్షలకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో గురువారం ఉదయం వనపర్తి వనపర్తి పట్టణంలోని సుధా నర్సింగ్ హెూమ్, సృష్టి హాస్పిటల్ ను కలక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో డెంగ్యూ, మలేరియా వ్యాధులతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని కలిసి మాట్లాడారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది, ఎంత చార్జి వసూలు చేస్తున్నారు అనే వివరాలతో పాటు సీజనల్ వ్యాధి అనుమానిత రోగుల నుండి రక్త నమూనా సేకరించి ఎలిజా పరీక్షలకు తప్పనిసరిగా పంపించాలని ప్రైవేట్ డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల నుండి ఇష్టారీతిన ఫీజులు వసూలు చేయవద్దని చికిత్సకు ఎంత చార్జి తీసుకుంటారో సూచిక బోర్డు పెట్టాలని సూచించారు. గర్భిణీలు ప్రసవానికి వస్తె సిజేరియన్ కాకుండా సాధారణ ప్రసవాలు జరిగేవిధంగ చూడాలన్నారు. తప్పనిసరి అయితే తప్ప సిజేరియన్ చేయొద్దని సూచించారు. ఇప్పటివరకు జరిగిన ప్రసవాల రిజిస్టరు పరిశీలించారు. సెల్లార్‌ను కేవలం వాహనాల పార్కింగ్ కు మాత్రమే ఉపయోగించాలని ఇతర అవసరాలకు ఉపయోగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సృష్టి హాస్పిటల్ లోని సెల్లార్ లో ఎక్సేరే గది ఉండటం, ఆక్సిజన్ సిలిండర్లు, ఇతరత్రా సామాన్లు ఉండటం గమనించిన కలక్టర్ మున్సిపల్ ఇంజనీరును పిలిపించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెల్లార్ లో కేవలం వాహనాలు నిలిపేందుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించడానికి వీలు లేదని తెలిపారు.

***- వసతి గృహంలో ఉండే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి***

వసతి గృహంలో ఉండే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం
30 ఆగస్టు 2024

## తప్పు ఎవరిది ?

(మొదటిపేజీ తరువాయి)

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇండ్ల పట్టాల ఆధారంగా ఇండ్లు నిర్మించుకున్నాము అని అలాంటి ఇండ్లను ఇప్పుడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం ధౌర్జన్యంగా కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని బాదితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈసర్వే నెంబర్‌లోనే పెద్దమనుషులుగా చలామణి అవుతున్నవారు పార్టీల నాయకులు వారి అనుచరులు ఇండ్లు కట్టుకుంటే వారి జోలికి వెళ్ళకుండా పేదలను రోడ్డుపై వేయడం ఎంతవరకు సమంజసం అని అంటూ శాపనార్థాలు పెట్టారు.

**అనుమతులు లేకుంటే కూల్చివేతలు తప్పవు : తహసిల్దార్**

మహబూబ్‌నగర్ అర్బన్ మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలు ఎవరైన అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినట్లు అయితే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చేస్తామని అర్బన్ తహసిల్దార్ ఘాంశీరాం నాయక్ అన్నారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్రిష్టియన్‌పల్లి సర్వేనెంబర్ 523 లో ఆదర్శనగర్‌లో మొత్తం 83 ఎకరాల 30 గుంటలు ప్రభుత్వ స్థలం ఉందని తెలిపారు. ప్రభుత్వ అవసరాల కోసం స్థలాలను కెటాయించిన తర్వాత 3 ఎకరాల 30 గుంటలు మిగిలిందన్నారు. ఇక్కడ స్థానికంగా కొంతమంది ఇండ్లను, షెడ్లను అక్రమంగా నిర్మించుకున్నారు అని నివాసం కూడా లేరు అని తెలిపారు. వారికి ఎలాంటి పట్టాలు కూడా లేవు అన్నారు. మున్సిపల్ రెవెన్యూ, పోలీసుల సహకారంతో కూల్చివేతలు చేపట్టాము అని తెలిపారు. అదే విధంగా ఏనుగొండలోని సర్వే నెంబర్ 25 లో కూడా అక్రమన నిర్మాణాలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. త్వరలో చర్యలు తీసుకుంటాము అని అన్నారు.

## ఇష్టారీతిన ఫీజులు వసూలు చేయొద్దు

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్ ఆదేశించారు. గురువారం జంగిడిపురం ఎస్సీ ప్రిమెట్రిక్ బాయ్స్ హాస్టల్ ను సందర్శించిన కలెక్టర్ వసతి గృహంలో విద్యార్థులకు ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. డైనింగ్ హాల్, ఇతర మౌలిక సదుపాయాల కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఎస్సి కార్పొరేషన్ ఈ.డి నుషితను ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని వార్డెన్ ను ఆదేశించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈ.డి నుషిత, వైద్యులు తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

## ఆటలాడండి ఆరోగ్యంగా ఉండండి




**మక్తల్ మేజర్‌న్యూస్:** గురువారం మేజర్ ధ్యాన్చంద్ 13వ జయంతి, పురస్కరించుకొని, 1912 ఆగస్టు 29 నుండి దేశమంతట ప్రతి సంవత్సరము జాతీయ క్రీడల దినోత్సవం ఘనంగా జరుపుకొని, ర్యాలీ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించుటకు మక్తల్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని గ్రామంలో జిహెచ్ యం బి. వెంకటయ్య, పిడి బి.రూప ఆధ్వర్యంలో గ్రామం పురవీధుల గుండా విద్యార్థులు ఆటలాడండి ఆరోగ్యంగా ఉండండి, ధ్యాన్చంద్ అమరహే, ఉందేమాతరం, ఆరోగ్యమే మహాభాగ్యం అను నినాదాలు ఇస్తూ ఘనంగా జాతీయ దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని పాఠశాల హెచ్ యం.వెంకటయ్య క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. పాఠశాలలో జరిగిన సమావేశంలో జాతీయస్థాయి క్రీడాకారులను ఘనంగా సన్మానించి విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని పాఠశాల పిడి.బి రూపను హెచ్ యం అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్లప్ప, నరేష్,నర్సప్ప, ప్రియాంక, మీరా, కృష్ణవేణి, పున్నమ్మ, శిరీష ,తిరుమల్, లక్ష్మీ కాంత్, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు లోకాయపల్లి లక్ష్మమ్మ జాతర మహోత్సవం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్నటువంటి లోకాయపల్లి లక్ష్మమ్మ నేడు జాతర ఘనంగా కొనసాగనుంది. శ్రావణమాసం లో అమ్మవారికి నెల రోజుల పాటు జరిగేనా పూజా కార్యక్రమలతో పాటు నేడు చివరి ఐదవ శుక్రవారం ఉదయం తెల్లవారుజామున అమ్మవారికి ఘనంగా పూజలు అభిషేకం నిర్వహించనున్నారు. అమ్మవారిని దర్శించేందుకు ఈ చుట్టు పక్కల గ్రామాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచీ భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. అలాగే నేడు లోకాయపల్లికి ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య అతిథులుగా వచ్చి దర్శించుకునే అవకాశం ఉందని ఆలయ సమితి తెలియజేసింది. నేడు ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని భక్తులందరికీ సరిపడా ప్రసాదం భోజనాలు ఏర్పాటు చేసినట్లు గుడి కమిటీ తెలియజేసింది. మధ్యాహ్నం నుండి అమ్మవారి ఆలయం దగ్గర రెట్ట పట్టు కార్యక్రమాలు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. జాతర పూజలు ముగించుకొని రాత్రి సమయానికి అమ్మవారి పల్లకి పూజారి ఇంటికి చేరుకుంటుందని తెలిపారు.

## ఉద్యాన కళాశాలలో వినూత్న కార్యక్రమం... అమ్మ పేరుతో ఒక్క మొక్క



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాలలో అమ్మ పేరుతో ఒక్క మొక్క నాటే వినూత్న కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యాన కళాశాల అసోసియేట్ డిన్ డాక్టర్ పిడిగం సైదయ్య, ప్రొఫెసర్లు, విద్యార్థులతో కలిసి 100 మొక్కలకు పైగా నాటారు. డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ... ప్రతి వ్యక్తి కనీసం తను పీల్చుకుంటున్న ఆక్సిజన్ కు సమానమైన ఆక్సిజన్ ఇచ్చేలా సంవత్సరానికి 6 మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా జీవితంలో అడుగడుగునా మొక్కలతో అనుబంధం కలిగిన ఉద్యాన విద్యార్థులు మొక్కలు నాటడంలో అందరికంటే ముందుండాలని కోరారు. నాటే ప్రతి మొక్క ఒక్క వృక్షంగా ఎదిగే వరకు బాగోగులు చూసుకోవాలని అన్నారు. ప్రతి మొక్క అమ్మలాగా ఒక వ్యక్తికి కావాల్సిన సకల ఆక్సిజన్ ను, ఆహారాన్ని, ఇతర ఉత్పత్తులను ఇస్తుందని, అందుకే ప్రతి మొక్కను అమ్మలాగా గౌరవించి, పోషించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భారీ మొక్కలు నాటడంలో భాగంగా గురువారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రధానమంత్రి సెప్టెంబర్ 1వ తేదీ నాటికి దేశంలో నిర్దేశించిన 80 కోట్ల మొక్కలు పూర్తి కావాలని, అదే విధంగా 2025 మార్చి నాటికి 140 కోట్ల మొక్కలు నాటడం పూర్తి చేస్తే భారతదేశం స్వచ్ఛమైన శ్వాస పీల్చుకుంటుందని అసోసియేట్ డీన్ పిడిగం సైదయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ఏ బి.రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డాక్టర్ విద్య, బేబీ రాణి, ప్రొఫెసర్లు డాక్టర్ షాహనాజ్, డాక్టర్ పూర్ణిమ మిశ్ర, డాక్టర్ జె.శ్రీనివాస్, డాక్టర్ గౌతమి, చంద్రశేఖర్, వంద మంది విద్యార్థులు , సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటగిరి రైల్వే అండర్ బ్రిడ్జి విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

### - రాస్తారోకో నిర్వహించిన గ్రామస్తులు







**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల పరిధిలోని వెంకటగిరి రైల్వే స్టేషన్ సమీపంలో ప్రధాన రహదారి వద్ద ఉన్న రైల్వే గేటును మూసివేసి అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. అందుకోసం దాదాపు 8 నెలల క్రితం ఎలాంటి రాకపోకలు కొనసాగాకుండా పనులు పూర్తీ అయ్యేవరకు అక్కడ ఉన్న రహదారిని మట్టి వేసి పూర్తిగా మూసివేశారు. సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న స్పందించడం లేదని వాపోతున్నారు. 8 నెలలు గడిచిన ఇప్పటివరకు అండర్ బిడ్జ్ పనులు కూడా ప్రారంభం కాలేదని చెప్తున్నారు. రైల్వే గేట్ పక్కనే ఉన్నటువంటి మట్టి రోడ్డు పై ప్రస్తుతానికి వాహనాలు వెళుతున్నాయి చినుకు పడిందంటే చిత్తడిగా మారి వాహనాలన్నీ బురదలో గుంతల్లో ఇరుక్కుపోతున్నాయి కావున అధికారులు నిర్లక్ష్యం వల్లే ఇప్పటివరకు రైల్వే గేట్ అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయలేకపోతున్నారని దీంతో వెంకటగిరి రహదారిపై వెంకటగిరి గ్రామస్తులు గురువారం నాడు రాస్తారోకో నిర్వహించారు. ఈ సమస్యపై వెంటనే తాహసిల్దార్ ఎల్లయ్య పోలీస్ సిబ్బంది అక్కడ చేరుకొని రైల్వే అధికారులతో మాట్లాడి పనులను ప్రారంభించారు.

## చెరువు కుంటలను కాపాడండి - ప్రజాసంఘాల డిమాండ్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఆక్రమనకు గురి అవుతున్న చెరువు, కుంటలను కాపాడాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని 6 చెరువు కుంటలను కాపాడాలని కోరుతూ సిపిఎం నాయకులు తెలుగు సత్తయ్య అధ్యక్షతన గురువారం అంబేద్కర్ కళాభవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ జల వనరుల సంరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. నల్లకుంట, మురుగోనుకుంట, నల్లచెరువు, ఊరకుంట బండమీదిపల్లి తూముకుంటలను కాపాడాలన్నారు. జడ్చర్లకు రాబోయే కాలంలో నీటి ఎద్దడి తీవ్రతరం కాబోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జడ్చర్ల బాదేపల్లి ప్రాంతాల్లో ఉన్న చెరువులు కుంటలు దాదాపు 90శాతం ఆక్రమనకు గురి అయ్యాయని పలువురు అభిప్రాయపడ్డారు. శికం, బఫర్ జోన్, నాళాలు, బొందల గడ్డలు, 10 శాతం భూములన్నీ అధికారులు, రాజకీయ నాయకుల వల్ల అన్యాక్రాంతం అయ్యాయని అన్నారు. దీనిని ప్రజలు బలంగా నమ్ముతున్నారని, వీటిని అరికట్టాలంటే ప్రజలు బలంగా వ్యతిరేకిస్తూ ముందుకు రావాలని, ప్రజా సంఘాలు కలిసికట్టుగా పనిచేయాలని, ఆయా కాలనీవాసులు ఎక్కడికి అక్కడ చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. గతంలో ఊర చెరువును అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించినట్లే ఇప్పుడు కూడా అధికారులు నల్లకుంట చెరువును, ఇతర చెరువులను సందర్శించి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని, అక్రమ కట్టడాలని ఆపివేయాలని అభిప్రాయపడ్డారు. నల్లకుంట చెరువులో ఉన్నటువంటి అక్రమ కట్టడాలను వెంటనే కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు సత్తయ్య, పాలమూరు అధ్యయన వేదిక ఎన్. యాదగిరి, కౌన్సిలర్లు ఉమా శంకర్ గౌడ్, కోట్ల ప్రశాంత్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు భాగీ కృష్ణయ్య, నడిమింటి శ్రీనివాసులు, బూరుగుపల్లి కృష్ణ యాదవ్, చాంద్ ఖాన్, వడ్లనిశేఖర్, ఆకుల వెంకటేష్, రమేష్ నాయక్ ,లోకేష్ నాయక్, భీమ్ రాజ్ ,బురెడ్డిపల్లి మాజీ సర్పంచ్ వెంకటయ్య, నాయకులు రాజేందర్, శ్రీనివాసులు, శేఖర్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టాలని కమిషనర్. జిల్లా కలెక్టర్లుకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ఎలక్షన్ కమిషనర్ వారి యొక్క ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేస్తామని ఎన్నికల కమిషనర్ పార్థసారథికి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంతరాలు స్వీకరించాలని, సెప్టెంబర్ 21 న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందన్నారు. తుది ఓటరు జాబితాను వెలువరించడానికి ముందే క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే వాటిని పరిశీలించి ఓటరు జాబితాలో చేర్చే అధికారం కేవలం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మాత్రమే ఉంటుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఏ చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకుండా ప్రతీ దశలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యానికి తావివ్వకూడదని జాగ్రత్తలు సూచించారు. ప్రతిఒక్కరు తమతమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అలసత్వాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని సమకూర్చుకోవాలని, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి, వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని, ర్యాండమైజెషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పంచాయతీరాజ్ చట్టం-2018 తో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటరు జాబితాను గ్రామ పంచాయతీల వారీగా రూపొందించుకోవాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి గల్లంతు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్రావు, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ అచ్చంపేట ఆర్డిఓ మాధవి తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలను సందర్శించిన అఖిల పక్ష కమిటి



**ఐజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మున్సి పాలిటీలో దుర్గనగర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థు లకు లెట్రిన్%ం% టాయిలెట్ సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు మరియు 128 విద్యార్థులకు కేవలం (2)రెండు తరగతి గదులు మాత్రమే ఉన్నందున విద్యాబోధన కూడా ఇబ్బంది ఉన్నదని ఉపాధ్యాయుల ద్వారా సమాచారం తీసుకోవడం జరిగిన ది. విద్యార్థుల మధ్యాహ్నం భోజనాలకు నిధులు (3) మూడు నెలలు నుండి రానందు వలన పిల్లలకు సరియైన ఆహారం అందించడం కష్టంగా ఉన్నదని వంట వారి నుండి తెల్సుకోవడం జరిగినది. పైసమస్యలన్నీ కలెక్టర్ ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు పోయి పరిష్కారం అయ్యే వరకు పోరాడతామని అఖిల పక్ష కమిటి అధ్యక్షులు%ం% కమిటి ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తెలుపడమైనది.

## జోగులాంబ దేవి అమ్మవారి దీక్ష ధరణ

**అలంపూర్ మేజర్ న్యూస్:** సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి అక్టోబర్ 12వ తేదీ వరకు జోగులాంబ దేవి అమ్మవారి దీక్ష ధరణను వేసుకునే భక్తులు మండలం, అర్థ మండలం, నవరాత్రి దీక్షలను,వేసుకోవాలని ఆలయ ఈవో పురేందర్ కుమార్ తెలిపారు. సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి అక్టోబర్ 11వ తేదీ వరకు మండల దీక్షను, సెప్టెంబర్ 20వ తేదీ నుండి అక్టోబర్ 11వ తేదీ వరకు అర్థ మండల దీక్ష ను, నవరాత్రి దీక్షను అక్టోబర్ మూడవ తేదీ నుండి అక్టోబర్ 10వ తేదీ వరకు, అమ్మవారి దీక్ష ధరన వేసుకొని భక్తులు ఈ తేదీలలో వేసుకోవాలన్నారు. అలాగే అక్టోబర్ 11వ తేదీన అమ్మవారికి ఇరుముడి సమర్పించాలన్నారు. జోగులాంబ అమ్మవారి దీక్షాధారణను ఆలంపూర్ గ్రామ పెద్దలు ప్రజలు ఆలయ అర్చకులు సిబ్బంది సహకారాలతో ఆలయంలో దీక్షాధరణమాలను వేసుకునే భక్తులకు పూజలు కల్పించడం జరిగింది అన్నారు.

## ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా క్రీడా దినోత్సవం



**ఎర్రవల్లి మేజర్ న్యూస్:** జోగు లాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రం లోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ పాఠ శాలలో గురువారం క్రీడా దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎర్రవల్లి మండలం మండల విద్యాధికారి ఆర్అశోక్ కుమార్, జితేందర్ ఎస్ఎఫ్జి జిల్లా సెక్రటరీ పాల్గొన్నారు విద్యార్థులందరూ మార్చ్ ఫాస్ట్ చేసి ముఖ్య అతిథులకు గౌరవ వందనం చేశారు. తర్వాత విద్యార్థి నాయకుల చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ధ్యాన్ చందు వరుసగా ఒలంపిక్స్లో మూడుసార్లు బంగారు పతకం సాధించి దేశ ఔన్నత్యాన్ని చాటారని, అలాగే విద్యార్థులు కూడా చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఆయన తెలియజేశారు. క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చు అన్నారు. విద్యార్థులు అందరూ ధ్యాన్చంద్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ ఆనంద్. రిటైర్డ్ ఎంఈఓ రాజు. వెంకట రాములు. వీర వసంత రాయుడు. ఫిజికల్ డైరెక్టర్ ఆనంద్. పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు కచ్చితంగా పాటించాలి : సీఐ రవీందర్

**అచ్చంపేట మేజర్న్యూస్:** అచ్చంపేట పరిధిలో గల అన్ని మండలాలకు చెందిన ద్విచక్ర త్రీ చక్ర ఫోర్ వీలర్స్ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను వాహనంతో పాటు ఉంచుకోవాలని అచ్చంపేట సీఐ రవీందర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అచ్చంపేట సర్కిల్ పరిధిలో ఉన్న మండలాల ప్రజలు తమరి టు వీలర్, త్రీ వీలర్ మరియు ట్రాక్టర్స్ వాహనాలతో రోడ్డుపై ప్రయాణం చేయు సమయంలో అట్టి వాహనాలకు అన్ని రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ కాగితాలు కలిగి ఉండి రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్ కనిపించే విధంగా ముందు వెనుక వైపుల ఉండే విధంగా చూసుకొని మీ వాహనాలతో రోడ్డుపై ప్రయాణం చేయాలని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు గానీ నెంబర్ గానీ లేనియెడల అట్టి వాహనాలను జప్తు చేసుకొని చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని, అదేవిధంగా ముఖ్యంగా ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్ ట్రాలీ వెనుక భాగంలో ట్రాలీ యొక్క రిజిస్ట్రేషన్ నెంబరు కచ్చితంగా పెట్టి ఉండి దానికి రాత్రి సమయాలలో కనిపించే విధంగా త్రికోణం రేడియం స్టిక్కర్లు పెట్టి నడపాలని సూచించారు. అందువలన రాత్రి సమయాలలో ట్రాక్టర్ వల్ల జరిగే ప్రమాదాలు నివారించగలమని. ఇట్టి కాగితాలు లేని మరియు నెంబరు లేని వాహనాలను సీజ్ చేయబడి చట్టప్రకారం చర్యలు తీసుకోబడునని అన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్కర్నూల్, మేజర్న్యూస్:** మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై అధికారులుతో కూలంకషంగా చర్చించారు. వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో వెంటనే యాంటీడ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణపై జిల్లా ఎస్పీతో కలిసి అవగాహన సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలు రవాణా, వినియోగం జరుగకుండా అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇది కేవలం ప్రభుత్వ యంత్రాంగాల బాధ్యత అని భావించకుండా సమాజంలోని వివిధ వర్గాల వారందరూ మాదకద్రవ్యాల నిరోధానికి తమవంతు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, వినియోగం, వాటితో ముడిపడిన కార్యకలాపాలను గమనిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.జిల్లాలో అన్ని పాఠశాలలు కళాశాలల విద్యార్థులకు అవగాహన చర్యలు చేపట్టేలా పోలీస్ అధికారులకు సూచించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు అలవాటు పడి వాటికి బానిసలుగా మారిన వారు వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా నష్టపోతారని చెప్పారు. మాదకద్రవ్యాల వినియోగంతో దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృతస్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ మాదకద్రవ్యాలను నియంత్రించేందుకు కఠిన చర్యలను తీసుకోవాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు, రవాణాలపై పటిష్టనిగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి శ్రీనివాసులు, డిఇఓ గోవిందరాజులు, సోషల్ వెల్ఫేర్ అధికారి రామ్లాల్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసినా మండల స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నందు నిర్వహించిన 68వ ఎస్జిఎఫ్ఐ ధరూర్ మండల స్థాయి కబడ్డీ కోకో వాలీబాల్ పోటీలు ఘనంగా ముగిశాయి ఈ పోటీలలో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కేజీబీవీ గురుకుల పాఠశాల విద్యార్థులు దాదాపుగా 700 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి డాక్టర్ బి.ఎస్ ఆనంద్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలలో రాణిస్తే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడలకు ప్రాముఖ్యత కల్పిస్తుంది అని అన్నారు అలాగే క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి జిల్లా రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మీ గ్రామానికి మీ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు అలాగే ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందిస్తూ మెమొంటోస్ను డాక్టర్ బి.ఎస్ ఆనంద్ ఎస్జిఎఫ్ కార్యదర్శి జితేందర్ జడ్.పి.హెచ్.ఎస్ ధరూర్ పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ రాఘవేందర్ అందించారు మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయిలో నిర్వహింపబడే పోటీలకు పంపడం జరుగుతుంది అని మండల కన్వీనర్ శ్రీనివాసులు తెలియజేశారు వాలీబాల్ గర్ల్స్ అండర్ 14 విభాగం ఫస్ట్ ప్రైజ్ ధరూర్ సెకండ్ ప్రైస్ కేజీబీవీ ధరూర్ వాలీబాల్ అండర్ 17 గర్ల్స్ విభాగం ఫస్ట్ ప్రైస్ సెకండ్ ప్రైస్ జెడ్పిహెచ్ఎస్ ధరూర్ వాలీబాల్ బాయ్స్ అండర్ 17 విభాగం ఫస్ట్ ప్రైజ్ జెడ్ పి హెచ్ ఎస్ ధరూర్ సెకండ్ ప్రైస్ జెడ్ పి హెచ్ ఎస్ ఉప్పేర్ వాలీబాల్ అండర్ 14 బాయ్స్ విభాగం ఫస్ట్ ప్రైస్ జెడ్ పి హెచ్ ఎస్ ధరూర్ సెకండ్ ప్రైజ్ జెడ్ పి హెచ్ ఎస్ ఉప్పేర్ కబడ్డీ అండర్ 14 బాలుర విభాగం ఫస్ట్ ప్రైస్ సెకండ్ ప్రైస్ అండర్ 17 కబడ్డీ బాలుర విభాగం ఫస్ట్ ప్రైస్ డి వి బి సెకండ్ ప్రైస్ వేద గాయత్రి కోకో అండర్ 17 బాలికల విభాగం ఫస్ట్ ప్రైజ్ టిఎస్డబ్ల్యూఆర్ఎస్ సెకండ్ ప్రైజ్ జెడ్ పి హెచ్ ఎస్ ధరూర్ కోకో అండర్ 14 బాలుర విభాగం ఫస్ట్ ప్రైస్ జెడ్ పి హెచ్ ఎస్ ధరూర్ సెకండ్ ప్రైస్ జెడ్పిహెచ్ఎస్ ఉప్పేర్ ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య వ్యాయామ ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తెలుగు భాష ఔనత్యాన్ని పరిరక్షించాలి : లింగాల హైస్కూల్ జిహెచ్ఎం బషీర్ అహ్మద్





**లింగాల, మేజర్ న్యూస్:** తెలుగు భాష ఔన్నత్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని జిహెచ్ఎం బషీర్ అహ్మద్ అన్నారు. తెలుగు వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించు కొని గురువారం లింగాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గిడుగు రామమూర్తి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను గౌరవిస్తూ ఈ వేడుకలను జరుపుకుంటున్నట్లు వెల్లడించారు. గిడుగు రామమూర్తి చూపిన బాటలో పయనిస్తూ ఆయన ఆశ సాధనకు కృషి చేయాలన్నారు. తెలుగు భాష కనుమరుగైపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలుగువారిపై ఉందని అన్నారు. తెలుగు భాషలో విశేష కృషి చేసిన సాహితీవేత్తలు కవులకు సంబంధించిన చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులతో పద్య పఠనం చేయించారు. తెలుగు భాషో పాధ్యాయులు సుజాత, రమేష్ లను సన్మానించారు. తెలుగు భాష వైభవం గొప్పతనం గురించి విద్యార్థులకు వారు వివరించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కొండయ్య, పురుషోత్తం, శంకరయ్య, ధర్మసింగ్, నర్సింహ్మా, కవితారాణి, మహేశ్వరి, శమీన, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యా సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి

### - సిగ్మా మేనేజింగ్ డైరెక్టర్ సి దామోదర్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద మెరిట్ విద్యార్థులకు తాము అందిస్తున్న విద్యా సహకారాన్ని సద్వినియోగం చేసుకొని అత్యుత్తమ ఫలితాలు పొందాలని సిగ్మా అడ్వాన్సు సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ చీమర్ల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8,9,10 వతరగతి మెరిట్ విద్యార్థులకు వందేమాతరం ఫౌండేషన్ సౌజన్యంతో సిగ్మా అడ్వాన్స్ సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ చీమర్ల దామోదర్ రెడ్డి 2 నెలలకు సంబంధించి 36 వేల రూపాయల నగదు పురస్కారాలను నిరుపేద మెరిట్ విద్యార్థులకు వారు అందజేశారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు ఈ నగదు పురస్కారాలను అందజేసినట్లు వారు తెలిపారు ఈ మెరిట్ పారితోషకాన్ని గత 8 సంవత్సరాలుగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందిస్తున్నామని దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఎదిగి నిరుపేద విద్యార్థులకు తమ తోడ్పాటును అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సి ఎల్ ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మనోహర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ రావు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**అమరచింత, మేజర్ న్యూస్:** మహిళ సంక్షేమంకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా మహిళలకు ఒక లక్ష రూపాయలు మంజూరు చేస్తూ గురువారం అమరచింత మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మహిళలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల 15 మంది మహిళలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా మంజూరు జరిగిందని తహసిల్దార్ రమేష్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం నుంచి మంజూరైన చెక్కులను మహిళలు బ్యాంకుల్లో తమ ఖాతాలలో వేసుకొని డబ్బులను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురపాలక చైర్ పర్సన్ వి. మంగమ్మ, వైస్ చైర్మన్ జిఎస్. గోపి, కౌన్సిలర్ రాజశేఖరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం. అరుణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పి. తిరుమలేష్, పోసిరి గారి విష్ణు, వెంకటేశ్వర్ రెడ్డి, తౌఫిక్, అంజి గౌడ్, హరీష్ నాయక్, హనుమంతు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కలుపు నివారణ పై రైతులకు అవగాహన



**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** మండలంలోని కొత్తూరు గ్రామంలో వయ్యారి భామ కలుపు మొక్కలపై రైతులకు అవగాహన కల్పించారు. గురువారం గ్రామంలో ఏరువాక పాలెం అగ్రికల్చర్ విద్యార్థులు గ్రామంలో పంట పొలాల వద్ద వయ్యారిభామపై రైతులకు అవగాహన కల్పించారు. వయ్యారి భామ అనే పేరుతో అత్యంత ప్రమాదకరమైన వయ్యారి భామ పంట పొలాలలో సులభంగా వ్యాపిస్తూ ఏపుగా పెరిగి పంట పొలాలను నిర్వీర్యం చేస్తుందని తెలిపారు. దీంతో పంట దిగుబడి సులభంగా గణనీయంగా తగ్గుతుందని మనుషులు పశువుల ఆరోగ్యం పైన దుష్ప్రభావం చూపుతోందని రావేప్ విద్యార్థులు రైతులతో కలిసి గ్రామంలో ఉన్న వయ్యారి మొక్కలను తొలగించారు గ్రామాన్ని సులభంగా ఉంచాలని రైతులను కోరారు.

## విద్యార్థులు బాగా చదువుకుంటేనే బంగారు భవిష్యత్

### - గుంజ్ స్వచ్ఛంద సేవ సంస్థ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుకుంటే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని గుంజ్ స్వచ్ఛంద సేవసంస్థ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్ తెలిపారు. మండలంలో ఉన్న అంకీళ్ల గ్రామపంచాయతీలోని ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠంశాలు శ్రద్ధగా విని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆయన సూచించారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ఆదుకుంటా నని ఆయన హామీ ఇచ్చారు. అంకీళ్ల సంపత్ కుమార్, కమ్మరి నరేష్, కృష్ణయ్య, వెంకటేష్ గౌడ్, గోపి, గోవిందు, గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయం పునర్ నిర్మాణం కోసం 25116/.రూపాయలు విరాళము అందజేతా

### - జీకేఆర్ ఫౌండేషన్ కొనరాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర రైల్వే స్టేషన్ బీసీ కాలనీలో .శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం పునర్నిర్మాణ కార్యక్రమాలలో భాగంగా తనవంతు సహాయంగా సహాయం అందించాలని ఆలయ కమిటీ వారు కోన రాజశేఖర్‌ని అడగగా వారు ఈరోజు ఆలయ పూజ కార్యక్రమాలలో పాల్గొని ఆలయానికి కోన రాజశేఖర్ ఆలయ కమిటీకి 25116/- రూపాయల చెక్కును అందించడం జరిగింది. అనంతరం ఆలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు యువకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టుదల, అంకిత భావంతో చదువుకోవాలి - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్యార్థులు సమాజంలో ఉన్నతంగా ఎదగాలంటే ప్రేరణ, పట్టుదల, అంకిత భావంతో చదువుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎం.ఎ.ఎల్.డి డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం మరియు తెలుగు భాష దినోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సరస్వతి చిత్ర పటానికి పూలమాల వేసి, విద్యార్థులలో ఉత్తేజం నింపేలా పలు సూచనలు చేశారు. కళాశాల మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన "ఎం.ఎ.ఎల్.డి స్టూడెంట్స్ వాయిస్" కాలేజ్ మ్యాగజైన్‌ను, జాతీయ స్థాయి అంతర్జాల ఆన్లైన్ క్విజ్ పోటీ, " స్పార్బ్" పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ ప్రేరణతో, పట్టుదలతో ముందుకు సాగాలని, భవిష్యత్‌లో ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని అన్నారు. విద్యార్థులలోని సృజనాత్మకతను గుర్తించి వారిని ఉత్తేజపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. నెలలో రెండు సార్లు కాలేజీకి వస్తానని, విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై పోటీ పరీక్షలకు సంబందించిన సలహాలు, సూచనాలు ఇస్తాన్నారు. యూపీఎస్సి, టిజిఎస్పీసి లాంటి పోటీ పరీక్షలకు బేసిక్స్ నేర్చుకోవడంతో పాటు ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో చదవాలని విద్యార్థులకు సూచించారు. యూపీఎస్సి పరీక్షపై పూర్తి వివరాలు తెలియజేస్తూ, సమాజం సేవ చేయాలని దృక్పథం తో విద్యార్థులు ప్రిపేర్ అవ్వాలని అన్నారు. యూపీఎస్సి పరీక్షలే కాకుండా అన్ని సెంట్రల్, రాష్ట్ర పోటి పరిక్షలకు ఆన్‌లైన్ ద్వారా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వొచని సూచించారు. మేజర్ ధ్యాన్ చంద్ జయంతి పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శారీరక మరియు మానసిక ఆరోగ్యం దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో సహాయపడతాయని అన్నారు. గద్వాల్ గొప్ప ప్రదేశం అని గుర్తుచేసుకుంటూ, గద్వాల్ నుండి కూడా ఎస్బిఐ చైర్మన్‌గా విధులు నిర్వహిస్తునారని, గ్రామీణ ప్రాంతాలలో నుండి కూడా గొప్ప విజయాలు సాదించవచ్చని, ఇలాంటి వ్యక్తులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కలెక్టర్ విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, వారిలో చైతన్యం నింపేలా సూచలను చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.కాలందర్ భాష ,వైస్ ప్రిన్సిపాల్ చంద్ర మోహన్, ఇంగ్లీష్ రిటైర్డ్ లెక్చరర్ కృష్ణ మూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా




**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ ఇలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీని మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం అమరచింత మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు ముందు ధర్నా నిర్వహించారు. ఆరోజు ఉదయం 10:30 గంటల నుంచి 11:30 గంటల దాకా బ్యాంకు ముందు ప్రభుత్వానికి నిరసన తెలుపుతూ సిపిఎం పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిఎస్. గోపి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి విస్మరించారని ఆయన ఆందోళన చెందారు. రాష్ట్రవ్యాప్తంగా 18 వేల కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసి రైతులకు రుణమాఫీ చేశారని ఆయన తెలిపారు. ఇంకా 12 వేల కోట్ల నిధులను మంజూరు చేయకుండా జాప్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం బ్యాంకులలో ఎలాంటి నిబంధనలను విధించకుండా రుణమాఫీని సక్రమంగా అమలయేటట్లు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అమరచింతలోని యూనియన్ బ్యాంకు లో 7 800 ఖాతాదారులకు రుణమాఫీ జరిగేది ఉండగా ప్రస్తుతం 3 వేల రైతుల ఖాతాలలో రుణమాఫీ జరిగిందని ఆయన తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం బ్యాంకు మేనేజర్ శివశంకర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు వెంకటేష్, అజయ్, ఆర్ఎన్. రమేష్, బుచ్చన్న, శ్యాంసుందర్, రాఘవేంద్ర, తిరుమల శ్రీనివాసులు, విమల్, వెంకటేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అపరిష్కృతంగా పడి ఉన్న సమస్యలను పరిష్కరించాలని ధర్నా




**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో అపరిష్కృతంగా పడి ఉన్న సమస్యలను అన్నిటిని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అమరచింత పురపాలక కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతుబ్ మాట్లాడుతూ అమరచింత మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో నెలకొన్న సమస్యలను తక్షణమే పాలకవర్గం, పురపాలక అధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ ఏర్పడి ఐదేండ్లు కావస్తున్న ఇంకా ఏ మాత్రం మున్సిపాలిటీలో అభివృద్ధి జరగలేదని ఆయన ఆరోపించారు. పట్టణంలో సమస్యలు పేరుకపోయిన పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. పట్టణంలోని ప్రజల నుంచి పన్నుల రూపంలో డబ్బులను వసూలు చేస్తున్న పట్టణాభివృద్ధికై కృషి చేయడం లేదని ఆయన ఆందోళన చెందారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో మహిళలకు మరుగుదొడ్లను నిర్మించాలని, ప్రధాన రహదారు వెంబడి హైమాక్స్ లైట్లు వేయాలని, కాళికాదేవి గుడి ముందు నిల్వ ఉన్న మురికినీటిని పక్కన ఉన్న డ్రైనేజీకి కాల్వకు పంపుతూ మురుగు కాలువను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కార్యాలయ వార్డు ఆఫీసర్ మునిస్వామికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అనురాగ్, మహబూబ్, అరుణ్, ముస్తఫా, అక్షయ్ పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న తెలంగాణ ఉద్యమ కారుల కమిటీ ఏర్పాటు

### - తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం



**పాలమూరు మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ ఒకటవ తేదీన ఉమ్మడి జిల్లా స్థాయిలో తెలంగాణ ఉద్యమకారుల కమిటీ ఏర్పాటు చేయనున్నామని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం అన్నారు. గురువారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు లెక్కచేయకుండా ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని పోరాడిన ఉద్యమకారులను ఒకే తాటిపైకి తీసుకురావాలని ఆలోచనతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు రావడం అభినందనీయమన్నారు.తెలంగాణ ఉద్యమకాళ్ళంతా కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను పూర్తిగా విస్మరించిందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టి జైలు నుంచి విడుదలైన కవితకు టిఆర్ఎస్ నాయకులు 500 కార్లతో స్వాగతం సిగ్గుచేటు అన్నారు. రాజకీయ కుట్రల వల్ల కవితను అరెస్టు చేశారని, కవిత బిజినెస్ చేసిందే కానీ కుంభకోణం చేయలేదని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పడం విచారకరమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనే తెలంగాణ ఉద్యమ వ్యతిరేకులే క్యాబినెట్లో మంత్రులు గా ఉండి తెలంగాణ ఉద్యమకారులను నానా హింసలకు గురిచేసిందని ఆరోపించారు. కెసిఆర్ కార్చే ముసలి కన్నీరుకు బాధపడే వాళ్ళు ఎవరు లేరని అన్నారు. ఇప్పటికైనా ఉద్యమకారులందరూ ఒకటి కావాలని కోరారు. సందేహాలు, సలహాలకు 8978263458 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు పసుపుల రాజు,రఘు, శ్యామ్ పాల్గొన్నారు.

## గున్ముక్ల జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థుల ర్యాలీ



**ధన్వాడ మేజర్ న్యూస్ :** జాతీయ క్రీడా దినోత్సవం మరియు తెలుగు బాషా దినోత్సవ సందర్భంగా గున్ముక్ల జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపక బృందం ఆధ్వర్యంలో గ్రామ పుర వీధుల్లో స్లొగన్స్ ఇస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు జ్యోతి ప్రకాష్ రెడ్డి, పి ఈ టి ఆంజనేయులు, నారాయణ, రవీంద్ర, వెంకటేష్, సునీత, వెంకటేశ్వరమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**ఐజ మేజర్ న్యూస్:** గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని ఐజ మండల పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి ఎస్పీ ఆదేశాల మేరకు ఐజ ఎస్సై విజయ్ భాస్కర్ సూచనలు చేశారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తప్పని తీసుకోవాల్సి వుంటుందని ఇందుకోసం ముందుగా నిర్వాహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్‌శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్‌ప్రోటోకాల్ వెబ్సైట్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, మండపాల్లో ఎట్టిపరిస్థితులలోను డిజేను ఏర్పాటు చేయకూడదని చెప్పారు

**ఆలంపూర్ మేజర్ న్యూస్:** గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ ఆదేశాల మేరకు అలంపూర్ ఎస్సై ఏ. నాగరాజు గణేష్ మండప నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు తెలిపారు.



**దేవరకద్ర, మేజర్‌న్యూస్:** దేవరకద్ర కౌకుంట్ల మండల కేంద్రంలతో పాటు, ప్రతి గ్రామంలో శాంతియుతంగా వినాయక చవితి పండగా వేడుకలు నిర్వహించుకోవాలని ఎస్ఐ నాగన్న తెలిపారు. డీజేలు పెట్టరాదని, మండపాల వద్ద నిర్వాహకులే ఉండాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎస్సై ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల ప్రజలతో అన్ని వర్గాల వారితో గణపతి ఉత్సవాల నిబద్దంలో మరియు మిలాద్ ఉన్ నబి సందర్భంగా ప్రజలందరూ కలిసిమె లిసి శాంతియుతంగా ఆయా పండు గలు భక్తిశ్రద్ధలతో జరుపుకునేందు కుగాను తగు జాగ్రత్తలను మహమ్మదాబాద్ పోలీస్ వారు సూచించడమైనది. కావున గండీడ్ మరియు మహమ్మదాబాద్ మండల ప్రజలందరూ అన్ని పండుగలు శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకొని తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటూ పోలీసు వారి సూచనలను పాటించవలసిందిగా మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ జానకి ధరావత్ గారి ఆదేశాల మేరకు ప్రజలందరిని విజ్ఞప్తి చేసైనది కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఇందిరా కాలనీ 5 వ వార్డుకు చెందిన మరియమ్మ (సాయమ్మ) అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందింది. వార్డుకు చెందిన ఈరపోగు శ్రీనివాసులు, గంధం బాలు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా రూ. 5వేలు ఆర్థిక సాయం పంపించారు. మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, ఇంద్ర నాగన్న ,గొర్ల అనిల్, కమ్మరి రాజు, అశోక్, సమీర్‌లు మరియమ్మ (సాయమ్మ) మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి పంపిన రూ.5వేలు మృతురాలి కుటుంబానికి అందజేశారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



**పెద్దమందడి, మేజర్ న్యూస్:** పెద్దమందడి మండలం చిన్న మందడి గ్రామంలో పానుగంటి లక్ష్మమ్మ (85) ఆరోగ్యం బాగలేక మృతి చెందారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి తెలుపగా వెంటనే స్పందించి అభయహస్తం ద్వారా చనిపోయిన పానుగంటి లక్ష్మమ్మ కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ యాదవ్, వి కురుమూర్తి, ఎస్ మన్యం, కొమ్ము సామేలు, ఎం రమేష్, కొమ్ము నరసింహ, చిన్న ఆంజనేయులు ఉన్నారు.

## నూతన ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** నూతన ఓటర్ జాబితా తయారుకి రాజకీయ పార్టీలన్నీ సహకరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి నూతన ఓటర్ జాబితా తయారు (%లూా=%) 2025 ,పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమీషన్ ఓటరు నమోదు, సవరణ పత్రాలకు సంబంధించి పలు కీలక మార్పులు చేసిందన్నారు. ఓటర్ జాబితా నమోదు అనేది నిరంతరప్రక్రియ అని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి సర్వే చేసి చనిపోయిన ఓటర్ల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించడం, ఇతర ప్రాంతాల నుంచి షిఫ్ట్ అయిన వారి పేర్లను జాబితాలో చేర్చడం, ఇతర ప్రాంతాలకు షిఫ్ట్ అయిన వారి పేర్లను తొలగించడం 1 జనవరి 2025 వరకు 18 సంవత్సరాల వయసు నిండినవారిని ఓటరుగా నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. బూత్ లెవల్ అధికారి ఓటరు జాబితాతో ఓటర్ల నుండి నాణ్యత గల ఓటర్ జాబితాను తయారు చేయడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి డేవిడ్, బిజెపి పార్టీ ప్రతినిధిగా శ్రీనివాస్ రెడ్డి, టిడిపి పార్టీ ప్రతినిధిగా బాలకృష్ణ, వైయస్సార్ సి పి పార్టీ జిల్లా ఇంచార్జ్ ఎండి హుస్సేన్, బీఎస్పీ పార్టీ ప్రతినిధిగా కే రామకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధిగా బిఆర్ఎస్ ప్రతినిధులుగా వెంకటయ్య, లక్ష్మయ్య, రవి, ఎలక్షన్ డిటి రఘు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీలో అపరిష్కృతంగా పడి ఉన్న సమస్యలను పరిష్కరించాలని ధర్నా




**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో అపరిష్కృతంగా పడి ఉన్న సమస్యలను అన్నిటిని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అమరచింత పురపాలక కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతుబ్ మాట్లాడుతూ అమరచింత మున్సిపాలిటీ లోని అన్ని వార్డులలో నెలకొన్న సమస్యలను తక్షణమే పాలకవర్గం, పురపాలక అధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ ఏర్పడి ఐదేండ్లు కావస్తున్న ఇంకా ఏ మాత్రం మున్సిపాలిటీలో అభివృద్ధి జరగలేదని ఆయన ఆరోపించారు. పట్టణంలో సమస్యలు పేరుకపోయిన పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. పట్టణంలోని ప్రజల నుంచి పన్నుల రూపంలో డబ్బులను వసూలు చేస్తున్న పట్టణాభివృద్ధికై కృషి చేయడం లేదని ఆయన ఆందోళన చెందారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో మహిళలకు మరుగుదొడ్లను నిర్మించాలని, ప్రధాన రహదారు వెంబడి హైమాక్స్ లైట్లు వేయాలని, కాళికాదేవి గుడి ముందు నిల్వ ఉన్న మురికినీటిని పక్కన ఉన్న డ్రైనేజీకి కాల్వకు పంపుతూ మురుగు కాలువను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయ వార్డు ఆఫీసర్ మునిస్వామికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అనురాగ్, మహబూబ్, అరుణ్, ముస్తఫా, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** రుణమాఫీకి ఎలాంటి షరతులు లేకుండా రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ఎస్బిఐ బ్యాంకు ముందు గురువారం రోజు ధర్నా చేశారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్దంపర్వతాలుమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి కూడా ఇంకా రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 55 శాతం మంది రైతులకు రుణమాఫీ అందలేదని ఆయన విమర్శించారు రాష్ట్ర వ్యాప్తంగా రైతుల వ్యవసాయ రుణాలు 31 వేల కోట్లు మాఫీ చేస్తామని ప్రకటించి బడ్జెట్లో 26 వేల కోట్లు కేటాయించి కేవలం17, 933 కోట్ల రూపాయలు మాఫీ చేశారని ఇంకా 13 వేల కోట్ల రూపాయలు రైతాంగానికి మాఫీ చేయాల్సి ఉందని రెండు లక్షల పైన అప్పు ఉన్న రైతులకు నేటికీ మాఫీ చేయలేదని అంతకన్నా తక్కువ ఉన్న రైతాంగాన్ని కూడా అనేక రకాలుగా సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని రైతాంగానికి మాఫీ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని ఆయన డిమాండ్ చేశారు రుణమాఫీ అయినటువంటి రైతులకు బ్యాంకర్ల ద్వారా వెంటనే కొత్త రుణాలు ఇప్పించే విధంగా జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి జిల్లా కలెక్టర్ ప్రయత్నించాలని ఆయన సూచించారు రైతులకు మాఫీకి అన్ని రకాల అర్హతలు ఉన్న ఆధార్ కార్డులో తప్పులు ఉన్నాయని బ్యాంకు రుణ ఖాతాలో తప్పులు ఉన్నాయని వేరే వారికి ఆధార్ కార్డు లింక్ అయిందని కుటుంబంలో ఎక్కువ ఉన్నారని పాస్ పుస్తకంలో తప్పు ఉందని పలు రకాల సాంకేతిక కారణాలు రావడంతో లక్షలాది మందికి మాఫీ కాలేదని వీటన్నిటిని సరిచేసి ఈ నెల చివరి వరకు మాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు రుణమాఫీ అయ్యేంతవరకు దశలవారీగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ కే గీత మాజీ ఎంపిటిసి యాదయ్య మండల కార్యదర్శి అశోక్ తాడూరు మండల కార్యదర్శి కాశన్న నాయకులు సుభాష్ బాలరాజ్ సురేష్ విజయ గౌడ్ రామకృష్ణ లింగం రాహుల్ క్రాంతి మల్లికార్జున్ రైతులు పాల్గొన్నారు

## ఘనంగా బోనాల వేడుకలు



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా. గొల్ల కులస్తుల ఆరాధ్య దైవమైన మల్లయ్య స్వామి బోనాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఒగ్గు డోలు. నృ త్యాలతో ఊరేగింపు నిర్వహించి బోనాలను సమర్పించుకున్నారు అనంతరం ఆయా దేవాలయాలను సర్వ సుందరంగా విద్యుత్ దీపాలు పచ్చని తోరణాలు. పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి గ్రామదేవతలకు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించరు. సాయంత్రం. మొదటగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నుండి సర్కారు బోనంతో బయలుదేరి మహిళలు నూతన వస్త్రాలు ధరించి బోనం కుండలతో బొడ్రాయి వద్దకు చేరుకున్నారు. మేళ తాళాలు డప్పు వాయిద్యాలు నడుమ పోతురాజుల విన్యాసాలు నృత్యాల మధ్య మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో తిరిగి అమ్మవార్లకు పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ యన్నం భూపతి రెడ్డి పంచాయతీ కార్యదర్శి గిరి మాజీ ఎంపీటీసీ వై విజేందర్ రెడ్డి. సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్. క్యాసారపు వెంకటయ్య. శ్రీశైలం యాదవ్. పర్వతాలు యాదవ్. గోసుల కొండయ్య. సాయిలు. మల్లేష్ యాదవ్. పరమేష్ యాదవ్. జంగిలి యాదగిరి శంకర్. కృష్ణ ముదిరాజ్. శ్రీను ముదిరాజ్.పుల్లయ్య పిల్లి దేవేందర్.రంగయ్య గ్రామ ప్రజల తోపాటు తదితరులు ఉన్నారు.

## బాలల హక్కుల రక్షణ కు కృషి చేద్దాం - చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్ బాల నాగయ్య



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎన్ బాల నాగయ్య చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ అన్నారు. గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల , జూనియర్ కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎన్ బాల నాగయ్య చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు చెడు మార్గానికి దూరంగా ఉంటూ పట్టుదల, క్రమశిక్షణ, సేవా భావం అనుసరించాలన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు విద్యార్థులను సన్మార్గంలో నడిపించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థలు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఉత్తరయ్య సైబర్ క్రైమ్ గురించి, శ్రీదేవి బాల్య వివాహాల చట్టం గురించి ,డి కృష్ణయ్య న్యాయవాద సంఘం ఉపాధ్యక్షులు, పాఠశాల ప్రిన్సిపల్ ఉమా సుజాత, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ నాగవసంత, కురుమూర్తి సంధ్య, జ్యోతి, జ్యోష్ణ ,లెక్చరర్ కోఆర్డినేటర్ కవిత సఖీ కేంద్రం మహిళ చట్టాల గురించి ఉచిత న్యాయ సంఘం లోకదాలత్ గురించి వివరించారు. అదేవిధంగా పాఠశాల , కళాశాల విద్యార్థులు, లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం మున్న నూరు గ్రామానికి చెందిన హైమావతి అనే మహిళకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి వనపర్తిలో అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి నరేందర్ రెడ్డి వెంకట్రామారెడ్డి తదితరులున్నారు.

## రైతులకు రుణమాఫీ పై సలహాలు,సూచనలు

## - జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల కేంద్రంలోని రైతు వేదిక లో గురువారం నాడు. రైతులకు రుణమాఫీ విషయంలో సలహాలు సూచనలు కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ హాజరై రైతు రుణమాఫీ మీద, రైతులకు ఉన్న సమస్యల మీద, సలహాలు, సూచనలు ఇచ్చారు. రైతులు మాట్లాడుతూ రెండు లక్షల పైబడిన అమౌంటు కట్టాలా వద్దా అనే సమస్యపై జిల్లా వ్యవసాయ అధికారి కి అడిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు లక్షల పైన ఉన్న రూపాయలు ప్రస్తుతం కట్టండి, కట్టడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదు. ప్రభుత్వం నుండి మాకు జీవో ఇంతవరకు ఏమీ రాలేదు, ఇప్పుడైతే రెండు లక్షల పైబడిన అమౌంట్ కట్టాల్సిందే అని రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా కేవైసీ గురించి మాట్లాడుతూ ఆధార్ లో ఉన్న పేరు ,బ్యాంకులో ఉన్న పేరు ఏమన్నా తప్పులు ఉంటే బ్యాంక్ అధికారులను కలిసి, సరి చేసుకోవాలి. వ్యవసాయ అధికారులతో సంబంధం లేదు అన్నారు. అదేవిధంగా రేషన్ కార్డు లేని వారందరూ కూడా ఫ్యామిలీ గ్రూప్ నుండి మండల వ్యవసాయ అధికారి లాగిన్ ద్వారా సరి చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివకుమార్, ఏ ఈ ఓ అధికారి ప్రవళిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గంటన్నరలోపే ఫోన్ రికవరీ



**కృష్ణ మేజర్ న్యూస్ :** పోగొట్టుకున్న ఫోన్ ను గంటన్నర వ్యవధిలోనే రీకవరీ చేసి ఫోన్ ను గురువారం బాధితులకు ఎస్సై నవీద్ అందజేశారు. మండలంలోని గుడేబల్లూర్ గ్రామానికి చెందిన సి.రాజశేఖర్ అనే వ్యక్తి మొబైల్ ఫోన్ పొయిందని స్టేషన్లో ఫిర్యాదు చేయగా నూతన సాంకేతిక పోర్టల్ సిఈఐఆర్ ద్వారా ఫోను ట్రేస్ చేసి గంటన్నర కాలంలో నే బాధితులకు అందజేసినట్లు ఎస్ఐ నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలకమైన పరికరం కావున ప్రజలు ఎవరు తమ సెల్ ఫోన్ చోరికి గురైన లేదా పోగొట్టుకున్నట్లయితే అధైర్య పడకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి రోజుల వ్యాధిలోని ట్రేస్ చేసి ఫోన్లు రికవరీ చేయొచ్చు అని ఈ నూతన సీఈఐఆర్ పోర్టల్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కోరారు.

## అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య...!



**బాలానగర్ మేజర్ న్యూస్ :** అప్పుల భారం ఎక్కువై సంసారం మోయలేక ఓ వ్యక్తి చెట్టుకు ఉరేవేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన ఇది. బాలలానగర్ ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం పర్వతాపూర్ గ్రామానికి చెందిన రాములు (38) అనే వ్యక్తి ఆటో నడుపుతూ జీవనం కొనసాగించేవాడు ఈ మధ్యకాలంలో అత్తగారి ఊరైన రాజాపూర్ కు వచ్చాడు ఈ నేపథ్యంలో అప్పులు భరించలేక గురువారం తెల్లవారుజామున బాలానగర్ మండలం పెద్దయ్యపల్లి చౌరస్తా సమీపంలోని ఓ చింతచెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తిరుపాజీ తెలిపారు.

## క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి



**కోస్గి మేజర్ న్యూస్:** నేటి ఆధునిక కాలంలో టెక్నాలజీ పెరగడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల పట్ల ఆసక్తి సన్నగిల్లిందని, ఆటల మీద దృష్టి పెడితే శారీరక దృఢత్వం పెరుగుతుందని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సర్జఖాన్ పెట్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో సర్పంచ్ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడ దినోత్సవాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ క్రీడా దినోత్సవాన్ని హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ పుట్టిన రోజు సందర్భంగా జరుపుకుంటారని తెలిపారు. ఆటలో ధ్యాన్‌చంద్‌కు ఉన్న నైపుణ్యము, ప్రదర్శన మరియు నాయకత్వంతో ఇతనికి ది విజార్డ్ అని పేరు పెట్టడం జరిగిందని తెలిపారు పాఠశాల వ్యాయామ సహాయకుడు నరసింహులు మాట్లాడుతూ ధ్యాన్ చంద్ పుట్టినరోజు అయిన ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటామని ఆయన తెలిపారు. క్రీడాజ్యోతిని వెలిగించి గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ ప్రదర్శింప చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమ మహేశ్వర రెడ్డి,కృష్ణ మూర్తి,రాములు,సాయప్ప తదితరులున్నారు.

## విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

## -జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** గురువారం ఉదయం పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ లకు అదనపు ఎస్పి ఎండి రియాజ్ హుల్ హక్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సందర్భంగా వారితో మాట్లాడారు. విధి నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. పిఎస్ఓ లు ప్రజా ప్రతినిధుల రక్షణార్థం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, తన పరిసరాలపై అవగాహన కలిగి ఉండి అనుమానాస్పద వ్యక్తుల లేదా కార్యకలాపాల నిఘా ఉంచాలని సూచించారు. విధి నిర్వహణలో నీట్ టర్నోట్ కలిగి ఉండి, మర్యాదగా సౌమ్యంగా ఉండాలని సూచించారు. ఆయుధాలు ఉపయోగించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని వాటిపై పట్టు కలిగి ఉండాలని సూచించారు. విధుల్లో ఉన్నప్పుడు విఐపి ని వదిలి ఉండరాదు అని సెల్ ఫోన్ మాట్లాడుతూ ఉండరాదు సూచించారు. పిఎస్ఓ లకు నెలకు ఒకసారి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించాలని, అధునాతన ఆయుధాలపై నిరంతరం శిక్షణ ఇవ్వాలని ఫిజికల్ ఫిట్నెస్ ట్రైనింగ్ ఇవ్వాలని, ప్రతి ఒక్కరు ఫిజికల్ ఫిట్నెస్ కలిగి ఉండాలని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివశంకర్, పిఎస్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకులంలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని నెట్బాల్ అకాడమీ క్రీడాకారులకు ఇంటర్మూరల్ పోటీలను నిర్వహించడం జరిగింది ఇట్టి పోటీలలో నెట్ బాల్ అకాడమీకి చెందిన ఆరు నెట్ బాల్ జట్లకు లీగ పద్ధతిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ జిహెచ్ఎం ఉట్కూర్ నెట్ బాల సంఘం అధ్యక్షులు సెట్టి రమేష్ నెట్బాల్ అకాడమీ చైర్మన్ ప్రిన్సిపల్ ఎం రాజారాం. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్. జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ స సాంబయ్య నాయక్ డా. రామ్మోహన్ గౌడ్ ఫిజికల్ డైరెక్టర్, నెట్ బాల్ కోచ్ పిఈటి సుగుణాకర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గురుకులం ఉపాధ్యాయులకు ఫన్ గేమ్స్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో రమేష్ శెట్టి మాట్లాడుతూ స్పోర్ట్స్ ఫర్ ఫిట్ కావున జీవితంలో సంపూర్ణం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఒక క్రీడాంశాన్ని ఎన్నుకొని అందులో రాణించవలసిన అవసరం ఉందని అన్నారు క్రీడా పోటీలలో చురుకుగా పాల్గొన్నవారు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా జీవితంలో కష్టనష్టాలను సునాయాసంగా ఎదుర్కొంటారని ఆయన అన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు పట్టణ కార్యాశాల



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని శాసన్ పల్లి రోడ్ లక్ష్మీ బాంకెట్ హాల్ లో 2024 బీజేపీ సభ్యత్వ నమోదు పట్టణ కార్యాశాల గురువారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సభ అధ్యక్షులు అప్పిడెపల్లి రాము, రాష్ట్ర నాయకులు నాగురావ్ నామాజీ, జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్ , సభ్యత్వ నమోదు తాలూకా కన్వీనర్ కెంచె శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు మిర్చి వేంకటయ్య, సభ్యత్వ నమోదు కో కన్వీనర్ నక్క సత్యనారాయణ, పాండు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, పట్టణ మోర్చా అధ్యక్షులు బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పేట మండలం సభ్యత్వ నమోదు



కార్యక్రమం గురువారం జిల్లా కేంద్రం లో సదస్సు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ప్రసంగిస్తు సర్పంచులుగా చైర్మన్‌గా గెలవాలంటే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు బూత్ లెవల్లో కార్యకర్తలు ప్రతి ఒక్కరితో సభ్యత్వం చేయాలని పిలుపునిచ్చారు. భారత్ భద్రంగా ఉండాలంటే బీజేపీ బలంగా ఉండాలని అందుకే సభ్యత్వ కార్యక్రమం కీలకంగా చేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కెంచే శ్రీనివాసులు మాట్లాడుతూ భారత ప్రధాని ప్రసంగం మరింత బలంగా ఉండాలంటే ఈ సభ్యత్వ కార్యక్రమం పండగల నిర్వహించాలని మన రాష్ట్రం లో పదకొండు లక్షల ఇరవై ఐదు వెయిల సభ్యత్వలున్నాయని రాష్ట్ర పార్టీ లక్ష్యం నిలపెట్టాలని ప్రతి గ్రామంలో సభ్యత్వం పెంచాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలను గురువారం కాంప్లెక్స్ అధికారి, ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పలు రికార్డులు ,రిజిష్టర్లను ఆయన పరిశీలించారు. విద్యార్థుల యొక్క ప్రగతిని తెలుసుకొన్నారు. ముఖ్యంగా ఫౌండేషనల్ లెటరరీ, ఫార్మాటివ్ అసెస్మెంట్ 1, ప్రతినెల నిర్వహించే పేరెంట్స్, టీచర్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెను ప్రకారం పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని విద్యాపరమైన పలు సూచనలు సలహాలు సూచించారు. ఆనంతరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్ ఉపాధ్యాయ బృందం రాధారాణి ,లక్ష్మీనారాయణ, రమణ, మహేశ్వరి, నిజగుణ, సిఆర్పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహామృత్యుంజయ సహిత ద్వాదశ జ్యోతిర్లింగాలకు పంచామృతాలతో అభిషేకం



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీ కోటిలింగేశ్వర దత్త దేవస్థానములో గురువారం శ్రావణమాసం ఏకదశి సందర్భంగా మహామృత్యుంజయ సహిత ద్వాదశ జ్యోతిర్లింగాలకు పంచామృతాలతో , భస్మ గంధ కుంకుమ జలాలతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అభిషేకం జరిపి ధూపదీప నైవేద్యాలతో మహామంగళహారతి సమర్పించారు.

## భేషరతు 2 లక్షలు ఋణమాఫీ చేయాలి - సిపిఎం




**పాలమూరు మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం భే షరతుగా రైతుల రుణమాఫీని రెండు లక్షల వరకు మాఫీ చేయాల్సిందేనని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం రోజు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయం నుండి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 15 వరకు 2 లక్షల రుణాలను మాఫీ చేస్తామని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారని గుర్తు చేశారు. .కానీ ఇప్పటివరకు 50 శాతం రైతులకు మాత్రమే రుణాలు మాఫీ చేయడం సరైనది కాదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా బేసరత్తుగా 2 లక్షల వరకు రుణాలు మాఫీ చేయాలన్నారు. అడిగిన ప్రతి రైతుకు కొత్తగా రుణాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చంద్రకాంత్, రాజ్ కుమార్, దీప్లా నాయక్, లక్ష్మయ్య, మాణిక్యం రాజు, భీమ్లా నాయక్, సురేష్ పాల్గొన్నారు.

## 1 న పాలమూరు సాహితి అవార్డు ప్రదానోత్సవం

**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలుగు సాహిత్యరంగంలో విశేషకృషి చేస్తున్న కవులకు గత పధ్నాలుగు సంవత్సరాలుగా పాలమూరు సాహితి కవితాసంపుటాలకు పురస్కారాలను అందజేస్తున్నది. 2023 సంవత్సరానికిగాను ప్రముఖ కవి డాక్టర్ బాణాల శ్రీనివాసరావు రచించిన “రాత్రి సింఫని” కవితాసంపుటి ఎంపికైనట్లు పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పురస్కారం కింద శాలువా, మెమెంటోలతో పాటు ఐదువేల నూటపదహార్ల నగదు బహుమతిని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ లోగల కాళోజీ హాల్ లో సెప్టెంబర్ 1 న ఉదయం పది గంటలకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు విచ్చేస్తారని, జిల్లా కళాకారుల సంస్థ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది వల్లపురెడ్డి మనోహర్ రెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారని, విశిష్ట అతిథిగా ప్రముఖ విద్యావేత్త కె.లక్ష్మణ్ గౌడ్, ఆత్మీయ అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొంటారని, అలాగే పుస్తక పరిచయాన్ని ప్రముఖ యువకవి బోల యాదయ్య చేస్తారన్నారు. కావున ఈ కార్యక్రమానికి జిల్లాలోని కవులు, రచయితలు అధికసంఖ్యలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం : డాక్టర్ శివకాంత్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శివకాంత్ తెలిపారు గురువారం మండల పరిధిలోని వెలుగోముల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వెలుగమల గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చినట్లు వారు వివరించారు. దీంతోపాటు గ్రామంలోని ప్రజలంతా వివిధ రకాల వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతున్నారు వారికి ఉచితంగా గ్రామంలోని ప్రతి ఒక్కరికి అన్ని రకాల టెస్టుల కొరకు రక్త నమోనా తీసి ల్యాబ్ కు పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశాంక్ ల్యాబ్ టెక్నీషియన్ నాగరాజు హెల్త్ అసిస్టెంట్ సంపత్ కుమార్ దేవయ్య జంగయ్య ఏఎన్ఎం అంజలమ్మ ఆశ వర్కర్ లు రాధిక యాదమ్మ వరలక్ష్మి సునీత పుష్పమ్మ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడల దినోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఆగస్టు 29 ,మేజర్ ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకొని, 13వ జాతీయ క్రీడల దినోత్సవాన్ని నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి పురవీధుల గుండా విద్యార్థులు, క్రీడాకారులు జాతీయ జెండాలను చేతబుని, విద్యార్థులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం స్టేడియం గ్రౌండ్ లో జరిగిన సమావేశంలో 15 మంది జాతీయస్థాయి క్రీడాకారులను శాలువా, మెడల్స్ అందజేసి ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా తన సొంత ఖర్చులతో క్రీడారంగానికి సేవలు అందిస్తున్నందుకు గోపాలం ను అభినందించారు. బి.గోపాలము మాట్లాడుతూ 1912 ఆగస్టు 29న ఈ జాతీయ క్రీడల దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది అని, ప్రతి సంవత్సరము దేశమంతట జాతీయ క్రీడా దినోత్సవం ప్రజలందరూ జరుపుకొని, భారతదేశానికి హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ 1928, 1932 ,1936 వరుసగా మూడుసార్లు భారతదేశానికి ఒలంపిక్స్ లో హాకీ క్రీడలలో బంగారు పతకాలను అందించిన గొప్ప వీరుడని, అంతర్జాతీయ స్థాయి హాకీ క్రీడల్లో 570 గోల్స్ చేసిన గొప్ప హాకీ వీరుడని ధ్యాన్చంద్ గురించి కొనియాడారు. ధ్యాన్చంద్ హాకీ క్రీడారంగానికి సేవలందించినందుకు పద్మ విభూషణ్, ఖేల్ రత్న, ద్రోణాచార్య, ధ్యాన్చంద్ అవార్డులను కేంద్ర ప్రభుత్వము అందించి గౌరవించిందని విద్యార్థులందరూ క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్రేష్, దామోదర్, మంజుల, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్‌కు వినతి పత్రం



**వంగూరు మేజర్ న్యూస్ :** సిపిఎం ఆధ్వర్యంలో అర్హులైన రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని తాసిల్దార్ కిరణ్మయికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతా ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం సందర్భంగా రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికీ ఎనిమిది నెలలు కావస్తున్నా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అమలు జరగలేదని విమర్శించారు. రుణమాఫీ సగం మంది రైతులకు మాత్రమే జరిగిందన్నారు. రుణమాఫీ కాక రైతులు బ్యాంకులు వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతూ మనోవేదన పడుతున్నారని అన్నారు. వంగూరు ఐఓబి బ్యాంకులో నేటికీ కూడా 818 మంది రైతులకు రుణమాఫీ కాలేదని అన్నారు. రెండు లక్షలకు మించి అప్పు ఉన్న రైతులకు త్వరగా రుణమాఫీ అమలు చేయాలని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే స్పందించి రుణమాఫీ కానీ అర్హులైన రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేసి న్యాయం చేయాలని అన్నారు. లేనిపక్షంలో రుణమాఫీ కానీ రైతులందరికీ కలిసి ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాలస్వామి రైతులు పాల్గొన్నారు.

## కుటుంబానికి కాదు ఒక్కో రైతుకు 2లక్షలు మాఫీ వర్తించాలి : సిపిఎం మండల కార్యదర్శి బాలిరెడ్డి



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:**ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన వాటికీ అనుగుణంగా రుణమాఫీని వర్తింప జేయాలనీ కుటుంబన్ని పరిగణలోకి తీసుకోవడం సరైంది కాదని సిపిఎం మండల కార్యదర్శి డి. బాలిరెడ్డి అన్నారు. గురువారం సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో వీపనగండ్ల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. రుణమాఫీ అమలులో జరుగుతున్న జాప్యం కారణంగా రైతులు సకాలంలో పంటరుణాలు పొందలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న అధికారులు తగు చర్యలు చేపట్టక పోవడం బాధాకరం అని ఆయన అన్నారు. పంట రుణాలకు సంబందించి స్థానిక బ్యాంకులో వడ్డీ చెల్లించాలని ఇబ్బంది పెట్టడమే కాకుండా పంట రుణంలో కొంత డిపాజిట్ చేయించుకోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతల్లో పహాణి ద్వారా తీసుకున్న పంట రుణాలను సైతం మాఫీ చేయాలని రుణమాఫీ అమలులో రైతులకు కలుగుతున్న ఇబ్బందులపై తహసీల్దార్ వరలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యుడు మండ్ల కృష్ణయ్య. నాయకులు మహబూబపాష. కృష్ణయ్య. ఖాజాఉస్సేన్. రవిప్రసాద్. బాలగౌడ్. వెంకటేష్ గౌడ్. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలు



**పెబ్బేర్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో జాతీయ క్రీడా దినోత్సవం అన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల నందు క్రీడల పట్ల ప్రాథమిక దశ నుంచి ఆసక్తి కలిగించి క్విట్ ఇండియా మూవ్మెంట్ను ముందరికి తీసుకురావాలని, విద్యార్థులు క్రీడాస్ఫూర్తి నుండి రోజుకు ఒక గంట చొప్పున క్రీడలను మరియు వ్యాయామానికి కేటాయించాలని, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణ తెలిపారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థులకు గ్రామీణ క్రీడలు కనుమరుగైనటువంటి క్రీడా అంశాలను తిరిగి వెలుగులోకి తీసుకొచ్చి మన సంస్కృతిని అభివృద్ధి చేయాలని గిల్లిదండ వంటి ఆటలను పాఠాలలో భాగంగా విద్యార్థులకు బోధించడం ద్వారా మెరుగైన అభ్యసన ఫలితాలు సాధించవచ్చు అని మురళి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారుల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు స్వరాజ్యం బాబు పాల్గొని మెరుగైన విద్య అందించడం కొరకు ఈ సంవత్సరం మొత్తం ఒక వాలంటరీను అందిస్తామని చెప్పి తెలిపారు.అదేవిధంగా పాఠశాలల్లో జరుగుతున్నటువంటి వినూత్నమైనటువంటి క్రీడాంశాలు పాఠం నైపుణ్యాలను అభినందించి ఎల్లవేళలా సాహసహకారుల అందిస్తామని తెలిపారు.



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లో రాణించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తెలిపారు. మండలపరిధిలోని కున్సి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం హాకీ మాంత్రికుడు, ప్రసిద్ధ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలు నిర్వహించి పురవీధులలో క్రీడా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ధ్యాన్ చంద్ యొక్క విశిష్టతను,వివరించారు. ఆనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు నరేందర్ , నర్సింహులు,ఖాసీం,అలీ, సౌమ్య,మారెప్ప, ఉష,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి -ఏఎస్ఐ అంజిలయ్య



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట మండలంలోని మిదితండ గ్రామంలో ఏఎస్ఐ అంజిలయ్య ఆధ్వర్యంలో గురువారం ప్రజలకు పోలీస్ కళాబృందం సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాల పై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలైన డ్రగ్స్ గంజాయి, గుట్కా, మద్యపానం మొదలవాటుకి దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు సేవించడం వల్ల అనారోగ్య కారణాల పాలవుతారని మరియు ఆర్థికంగా కుటుంబాలు దెబ్బతింటాయని, మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం అవుతాయని కావున ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే గ్రామాలలో అసంఘటిత కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గ్రామ పెద్దలు, పోలీసు సిబంది, కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, కళ్యాణి, రుక్య నాయక్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణుడి ఊరేగింపు వేడుకలు



**మదనాపురం ,మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో శ్రీకృష్ణ వేడుకలు త్రైత సిద్ధాంత ప్రబోధానంద సేవా సమితి సభ్యురాలు అనిత తండ్రి బాలకిషన్ స్వగృహంలో త్రైత సిద్ధాంత సమితి పెద్దల సమక్షంలో ఘనంగా జరిగాయి. మూడు రోజులపాటు స్వామి వారి వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు . గురువారం శ్రీకృష్ణ భగవాన్ కి పూజలు చేసి భక్త బృందంచే పల్లకిలో స్వామివారిని ఊరేగింపు చేశారు. బాల బాలికలు శ్రీకృష్ణ , గోపికల వేషధారణలతో నృత్యాలు చేస్తూ కోలాటాలు ఆడుతూ ఊరు వాడలో ఊరేగించారు .ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధానంద సభ్యులు , గ్రామ పెద్దలు, మహిళలు, యువజన సంఘ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## అకాడమీకి అనుగుణంగా బోధన జరగాలి
## కాంప్లెక్స్ ఎచ్ఎం భానుప్రకాష్



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** అకాడమీకి అనుగుణంగా పాఠశా లలలో విద్యార్థులకు విద్యాబోధన జరగాలని కాంప్లెక్స్ ఎచ్ఎం భానుప్రకాష్ ఉపాధ్యా యినిలకు సుచించారు. గురువారం వీపనగండ్లలోని కేజీబీవీ పాఠశాల. కాంప్లెక్స్ పరిధిలోని బిసికాలనీ పిఎస్ పాఠశాలను సందర్శించారు. కేజీబీవీలో అకాడమీ పరంగా పలు రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పిఎస్ ఎచ్ఎం కల్పన. ఉపాధ్యాయినిలు మమత. పారిజాత. అకౌంటెంట్ రాధిక. సిఆర్పీ వెంకటేష్ పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధులను అరికట్టాలి



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని నర్సింగ్ పల్లె గ్రామంలోన డెంగ్యూ వ్యాధిగ్రస్తుల నివాసా గృహాలను జిల్లా ప్రోగ్రాం అధికారి డీఐవో డా. పరిమళ సందర్శించారు. ఈసందర్భంగా గ్రామాలలో మెయిన్ డ్రైన్స్ , రోడ్లు లేని కారణంగా అపరిశుభ్రమైన మురుగు నీరు నిలువలు ఉన్నందున వాటిలో చెత్త వంటి వ్యర్థాలు పేరుకుపోయి డెంగ్యూ, మలేరియా,చికెన్ గున్యా, ఫైలేరియా వంటి అంటువ్యాధులు ప్రబలుతున్నాయని ఆమె అన్నారు. వాటిని తొలగించేందుకు ముందు జాగ్రత్తగా గ్రామ పంచాయతీ అధికారులకు, సిబ్బందికి వివరించారు. ఈకార్యక్రమంలో మదనాపూర్ పీహెచ్సీ డా. భవాని, సూపర్వైజర్స్ రాణి, జిల్లా ఏఎల్వో టీమ్ సభ్యులు గంధం రాజు పాల్గొన్నారు.

## టార్గెట్ బాల్ రెఫరీగా ఎంపికైన
## సభావత్ బాబు నాయక్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఆగస్ట్ 30 నుంచి సెప్టెంబర్ 1 తేదీ వరకు రాయచోట్ లోని అర్చన కాలేజ్ అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ లో జరిగే సెకండ్ సౌత్ జోన్ టార్గెట్ బాల్ రెఫరీగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం దేవులతండా గ్రామానికి చెందిన సబావత్ బాబు నాయక్ ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర టార్గెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ రెడ్డి.ప్రధాన కార్యదర్శి రేవంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు బాబు నాయక్ తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికవ్వడం పట్ల మాజీ సర్పంచ్ పంతులాల్, భారతి అభినందించారు.గిరిజన బిడ్డ జాతీయ స్థాయి రిఫరీగా ఎంపిక అవ్వడం పట్ల గ్రామస్తులు సన్నిహితులు అభినందనలు తెలిపారు రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి నల్లమల ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పలువురు అభినందించారు.

## ఉద్యోగులు, వ్యాయామ క్రీడాలలో పాల్గొనాలి : జిల్లా కలెక్టర్ విజయేందర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఉద్యోగులు ఎల్లప్పుడూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉండేందుకు వ్యాయామం ,క్రీడలలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు. హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన క్రీడా కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ఆరోగ్యం అవసరమని, ఇందుకుగాను ప్రతిరోజు వ్యాయామం చేయాలని,క్రీడల్లో పాల్గొనాలని, అలాగే నెలలో కనీసం ఒక్కసారైనా క్రీడల ద్వారా చైతన్యం పొందాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకోసం వ్యాయామం చేయడం, నడకను ఆటలవారు చేసుకోవాలని వీటిని ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని చెప్పారు. కనీసం నెలకు ఒకసారైనా ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించాలని, ముఖ్యంగా ప్రతిరోజు బ్యాడ్మింటన్ , టెన్నిస్ వంటి ఆటల లో పాల్గొనాలని, అప్పుడే మానసికంగా, శారీరకంగా సామర్థ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. వీటితో పాటు, సాంప్రదాయ ఆటలు, మ్యూజికల్ చైర్ వంటి వాటిని పట్ల ఆసక్తి పెంచుకోవడమే కాకుండా, వాటిలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, డి ఆర్ డి ఓ నరసింహులు, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ జ్ఞాపికలను బహుకరించారు.

## ఎలాంటి షరతులు లేకుండా 2లక్షల రుణమాఫీ అమలు చెయ్యాలి

### - జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయాలని సిపిఎం జిల్లా నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ అన్నారు గురువారం. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని బ్యాంక్ బరోడా ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇంకా రాష్ట్రవ్యాప్తంగా 55 శాతం మంది రైతులకు రుణమాఫీ వర్తించడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల వ్యవసాయ రుణాలు రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని ప్రకటించి, బడ్జెట్లో రూ.26 వేల కోట్లు మాత్రమే ప్రకటించి, ప్రస్తుతం కేవలం రూ. 17,900 వేల కోట్లు వరకే మాఫీ చేసిందని,ఇంకా రూ. 13 వేల కోట్లు రైతాంగానికి రుణమాఫీ చేయాల్సి ఉందని ఆయన వివరించారు. రూ.2 లక్షలు ఆపైన అప్పు ఉన్న రైతులకు నేటికీ ఒక్క పైసా కూడా మాఫీ చేయలేదని, అంతకన్నా తక్కువ ఉన్న రైతాంగాన్ని కూడా అనేక విధాలుగా సాకులు చూపి రుణమాఫీ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బ్యాంకర్ల ద్వారా రైతులకు కొత్త రుణాలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, లేదంటే రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హెచ్చరించారు. ధర్నాలో పార్టీ సీనియర్ నాయకులు విజయ గౌడు, గోపాస్ లక్ష్మణ్,నందిపేట భాస్కర్, కొంగరి కాశన్న, హమాలీ కార్మిక సంఘం నాయకులు లక్ష్మయ్య,యాదయ్య,కృష్ణయ్య, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా జరిగినా క్రీడా దినోత్సవ సంబరాలు





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** స్థానిక మినీ స్టేడియం నందు హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ పుట్టినరోజు సందర్భంగా గురువారం జాతీయ క్రీడ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయము ఏడు గంటలకు ర్యాలీ నిర్వహించినారు. ధ్యాన్ చంద్ యొక్క పటానికి పూజా కార్యక్రమం అసిస్టెంట్ కలెక్టర్ గరీమ నరుల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించబడినది. క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు యువజన సంఘాలు పుర ప్రముఖులు పిడి మరియు పిఈటి ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలు విద్యార్థులు పాల్గొని స్థానిక స్టేడియం నుండి నారాయణపేట వీధుల వెంబడి ర్యాలీని నిర్వహించి క్రీడా ఆవశ్యకతను స్లోగన్ల రూపంలో తెలియచేయడము జరిగింది. క్రీడా దినోత్సవం సందర్భంగా వివిధ అంశాల పైన ఆట పోటీ లు నిర్వహించి వారికి బహుమతులను అందజేయడం జరిగింది. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే విద్యార్థులకు ఆటల అవశ్యకత వాటి వల్ల ఉపయోగాలు భవిష్యత్తులో నారాయణపేట పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. డివైఎస్ ఓ వెంకటేష్ మాట్లాడుతూ ఒక్క క్రీడల వల్లనే విద్యార్థుల ఆరోగ్యం బాగుంటుందని క్రీడలు జీవితంలో ఒక భాగం కావాలని ప్రతి వ్యక్తి ఏదో ఒక క్రీడలు అలవర్చుకొని రోజు ప్రాక్టీస్ చేయాలని శారికంగాను మానసికంగానూ దృఢంగా తయారవుతారని తెలియజేయడం జరిగింది, అలాగే జిల్లా నుండి ఈ అకాడమీ సంవత్సరంలో జాతీయ స్థాయిలో 41 మంది విద్యార్థులు పాల్గొన్నారు, వారిలో 8 బంగారు ఆరు రజితము 4 బ్రౌన్జ్ పథకాలను సాధించడం జరిగింది, ముమ్ముందు జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు యువకులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని ఈ జిల్లాకు మంచి పేరు తేవాలని కోరినారు.

## అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలంటూ సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా




**అచ్చంపేట మేజర్న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్సిస్టు సిపిఐఎం ఆధ్వర్యంలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలంటూ గురువారం నాడు అచ్చంపేట పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భముగా సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం రోజున షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారని, ఆగస్టు 15 తారీకు వరకు మూడు దఫాలుగా అందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పారని కానీ మొదటి దఫా రుణమాఫీ రెండవ దఫా రుణమాఫీ మూడవ దఫా రుణమాఫీ తెలంగాణ రాష్ట్రంలో 22 లక్షల మందికి 18 వేల కోట్ల రూపాయలు మాత్రమే రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు.కానీ ఇంకా 60 శాతం మందికి రుణమాఫీ కాలేదు వీళ్ళందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు . రైతులందరూ వ్యవసాయ అధికారుల చుట్టూ బ్యాంకుల చుట్టూ తిరిగి రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మిగిలిన రైతులందరికీ రుణమాఫీ చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం ఉదాహరణకు అచ్చంపేట మండలంలో 16,000 మంది అర్హులు ఉంటే మొదటిదాఫా 2200 మందికి రెండవ దఫా2200 మందికి మూడవ దశ 500 మందికి మొత్తం 4900 మందికి మాత్రమే రుణమాఫీ కావడం జరిగిందని అన్నారు. ఇంకా 12 వేల మందికి రుణమాఫీ కాలేదని అన్నారు. వెంటనే మిగతా రైతులందరికీ రుణమాఫీ చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏ రైతు కైతే రుణమాఫీ కాలేదో ఆ రైతుల ఇండ్లకు వ్యవసాయ అధికారులు వెళ్లి పరిశీలన చేసి రుణమాఫీ వర్తింప చేస్తామని అంటున్నారని, అది తొందరగా చేయాలని సిపిఎం పార్టీగా కోరుతున్నాం అన్నారు. రైతులందరికీ రుణమాఫీ జరగకపోతే అచ్చంపేట తాసిల్దార్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ అశోక్కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బక్కయ్య, బొల్లు చిన్నయ్య, చిన్న అంజనేయలు, అయిద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్, రైతులు సురకారం మల్లయ్య, కే బాల నారాయణ ,పీట్ల మల్లేష్, పీట్ల నిరంజనమ్మ ,దేవులి మారోని, బోజియా, తౌరియా, రాములు, నారాయణ, రాజ్య,లక్ష్మణ్, బోడ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జంక్షన్ డెవలప్మెంట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని సెకండ్ రైల్వే గేట్ సమీపంలో రెండో వార్డులో జంక్షన్ డెవలప్మెంట్ పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల పట్టణంలో ఎన్నడు ఎప్పుడు లేని విధంగా సెకండ్ రోల్ ఏ గేట్ సమీపంలో నూతనంగా జంక్షన్ డెవలప్మెంట్ ఏర్పాటు కావడంపట్ల సంతోషం హర్షం వ్యక్తం చేశారు. గద్వాల ప్రాంతానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు గద్వాలకు అడుగుపెట్టగానే ఆధునిక రకమైన ఎద్దులతో రైతు తో కలిగి ఉన్న చిత్రము తో స్వాగతం పలికే విధంగా ప్రస్తుతం కంప్యూటర్ యుగంలో రైతు దేశానికి వెన్ను వెన్నుముక లాంటివాడు కాబట్టి గద్వాలకు ముఖద్వారంలో కొత్త తరుణంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గద్వాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో గద్వాల పట్టణాన్ని మరింత అంగరంగ వైభవంగా సుందరంగా తీర్చిదిద్ది గద్వాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి, సాయి శ్యామ్ రెడ్డి, నరహరి శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అరుణమ్మ దశదినకర్మలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్:** మండలకేంద్రానికి చెందిన ముంగనూరు అరుణమ్మ దశదినకర్మలో గురువారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజాపూర్ మండల కేంద్రంలోని జేకే ప్యాలెస్ ఫంక్షన్ హాల్ ఆవరణలో ఏర్పాటు చేసిన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్వర్గీయ అరుణమ్మ కుమారులైన గిరిధర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతకుముందు డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, యువ నాయకులు అభిమన్యు రెడ్డి, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని అరుణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ తన కుటుంబ అభ్యున్నతి కోసం కృషి చేసిన అరుణమ్మ ఆకస్మిక మరణం తమను కలిచి వేసిందని పలువురు పేర్కొన్నారు. భౌతికంగా ఆమె మన మధ్యన లేకపోయినా ఆమె మధురస్మృతులు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పలువురు కొనియాడారు. అనంతరం ఆమె కుమారులు గిరిధర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డిలకు పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి : కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, మేజర్న్యూస్:** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పంచాయతీరాజ్ అధికారిని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయతి అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్లు, ఎన్నికల సిబ్బందిని పకడ్బందీగా ఏర్పాటు చేసుకుంటే ఎన్నికలు సజావుగా నిర్వహించుకోవచ్చని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సూచించారు. రిజర్వేషన్ల కేటాయింపు పూర్తి అవ్వగానే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని అందువల్ల అందుకు అవసరమైన కసరత్తు పకడ్బందీగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్లను సూచించారు. జిల్లా కలెక్టర్ పంచాయతీ రాజ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అసెంబ్లీ ఓటరు జాబితా గ్రామ పంచాయతీల వారీగా, వార్డుల వారీగా తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఇందుకు ముందుగా మ్యాపింగ్ చేసుకొని గ్రామంలోని ఓటర్లు అందరూ వారి వార్డుల వారీగా ఉండేవిధంగా చేసుకోవాలన్నారు. పంచాయతీ సెక్రటరీ, బి.ఎల్.ఒల సహకారంతో జాబితా సిద్ధం చేయాలని, పోలింగ్ స్టేషన్లను గుర్తించి వాటికి అవసరమైన మౌలిక వసతులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది, ఎన్నికల నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించడం జరుగుతుందనీ, ఎన్నికలను నిష్పాక్షికంగా సజావుగా పూర్తి చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ డిపిఓ రమణ మూర్తి, జడ్పి సీఈఓ యాదయ్య, పిడి డిఆర్డిఏ పి. ఉమాదేవి, డి ఎల్.పి ఓ రఘునాథ్, డిప్యూటీ సీఈఓ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### మక్తల్ నియోజకవర్గంలో

# 30వేల సభ్యత్వాల నమోదుకు బీజేపీ ఫోకస్

### - స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కసరత్తు

**ఆత్మకూర్, మేజర్న్యూస్:** మక్తల్ నియోజకవర్గంలో సంస్థాగతంగా పట్టు సాధించేందుకు బీజేపీ కసరత్తు ప్రారంభించింది. మొన్నటిలోకసభ ఎన్నికల్లో రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీలను వెనక్కి నెట్టి మొదటిస్థానం సాధించింది. సంస్థాగతంగా కేడర్ బలం లేకున్నా భారీగా ఓట్లు సాధించగలిగింది. మక్తల్, ఆత్మకూర్, అమరచింత మున్సిపాలిటీలతోపాటు కృష్ణ, మాగనూర్, ఊట్కూర్, నర్వ మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ మోదీ హవా కనిపించింది. మహబూబ్నగర్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణకు మక్తల్ నియోజకవర్గంలో దాదాపు 6వేల ఓట్ల ఆధిక్యం లభించింది. ఆ ఊపును కాపాడుకుంటూ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు బిజెపి తాజాగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. త్వరలో మున్సిపాలిటీలతోపాటు, స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. మక్తల్ నియోజకవర్గం లోని అధికార కాంగ్రెస్ పార్టీలో ఉన్న వర్గ పోరు, బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ నిస్సహాయత తీరును అనుకూలంగా మలుచుకునేందుకు బిజెపి కసరత్తు చేస్తోంది. ఈ సారి మక్తల్ నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. గతంలో సభ్యత్వనమోదు మొక్కుబడి వ్యవహారంగా నిర్వహించడంవల్ల గ్రామాలలో క్రియాశీలక సభ్యులు ఎంతమంది ఉన్నారన్న లెక్క కూడా పార్టీ వర్గాలు చెప్పలేకపోతున్నాయి. పార్టీ కమిటీలు బలంగా లేకపోవడం వల్ల సభ్యత్వ నమోదు తూతూ మంత్రంగానే సాగింది. ఈసారి అందుకు భిన్నంగా ఊరూరా కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది. దీనికి తోడు కొత్తగా సోషల్ మీడియా ద్వారా కూడా సభ్యత్వ నమోదుకు అవకాశం కల్పించారు. 50మందిని సభ్యులుగా చేర్పించిన వారిని క్రియాశీలక సభ్యులుగా గుర్తిస్తారు. ఇలా ప్రతి బూత్ నుంచి కనీసం ఒక క్రియాశీలక సభ్యుడు ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. మోదీ విధానాలు, కేంద్ర పథకాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తూ సభ్యత్వ చేయాలని భావిస్తున్నారు. ప్రధానంగా యువకులు, మేధావులు, బీసీ, ఎస్సీ వర్గాలు, మహిళలు, రైతులను సభ్యులుగా చేర్పించాలని కేడర్కు దిశా నిర్దేశం చేస్తున్నారు. మక్తల్ నియోజకవర్గం పరిధిలో కనీసం 30 వేల మందిని సభ్యులుగా చేర్పించాలని టార్గెట్గా పెట్టుకు నట్లు తెలుస్తోంది. నియోజకవర్గం పరిధిలోని దాదాపు అన్ని మండల కేంద్రాలలో ఇప్పటికే సభ్యత్వ నమోదుపై కార్యక్రమాలు చేపట్టారు. ఈ మేరకు బిజెపి నియోజకవర్గస్థాయి నేతలు బి.కొండయ్య, కర్నె స్వామి సోమశేఖర్ గౌడ్, బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి, నరసింహారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అశ్విన్ కుమార్, మేర్వరాజు, క్యామ భాస్కర్, లక్ష్మణ్, భాస్కర్, నాగప్ప, విద్యాసాగర్ లు గ్రామాలలో పర్యటిస్తూ క్యాడర్ ను సమాయత్తం చేస్తున్నారు. ఆగస్టు 31న బూత్ స్థాయిలో సమావేశం నిర్వహించి, సెప్టెంబర్1న ప్రధాని మోదీ సభ్యత్వ నమోదును అధికారికంగా ప్రారంభిస్తారు.



***బిజెపి బలోపేతమవుతుంది..***

బిజెపి సభ్యత్వ నమోదులో మక్తల్ నియోజకవర్గం రాష్ట్రస్థాయిలో టాప్లో ఉంచేందుకు కృషి చేస్తున్నాం. బిజెపి క్యాడర్, లీడర్ అంతా కూడా సమిష్టిగా కృషి చేయాలని భావిస్తున్నాం. సభ్యత్వ నమోదును క్యూఆర్ కోడ్, నమో యాప్, వాట్సాప్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు. బస్టాండ్లు, బహిరంగ ప్రదేశాల్లో కూడా సభ్యత్వం తీసుకుంటాం.

***– బి.కొండయ్య బిజెపి రాష్ట్ర కార్యదర్శి, మక్తల్***

## హాజరు శాతం పెంచాలి – జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్





**జడ్చర్ల మేజర్న్యూస్:** విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని మావునారు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. సియంఒ బాలుయాదవ్ బైకానితో కలిసి ప్రార్థనకు హాజరయ్యారు. విద్యార్థుల హాజరు శాతాన్ని ఉపాధ్యాయుల హాజరును పరిశీలించినారు. 3 రోజులు వరుసగా పాఠశాలకు రాని విద్యార్థులను గుర్తించి వారు ప్రతి రోజూ పాఠశాలకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని, తరగతుల వారిగా కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించే దిశగా విద్యా భోధన చేయాలని సూచించారు. పాఠశాల ప్రార్థన సమయం లో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం, వ్యావహారిక భాషా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెడ్ మాస్టర్ ఇబ్రహీం, సునీల్ కుమార్, గోపాల్, యుగేందర్, శంకర్ బాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు మండల రైతులతో ఏర్పడిన అనుబంధం మర్చిపోలేనిది : ఎఓ చంద్రమౌళి



**పెబ్బేర్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి పెబ్బేరు మండల వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న చంద్రమౌళి గద్వాల జిల్లాకు బదిలీ కాగా పెబ్బేరు మండలాని కి మండల వ్యవసాయ అధికారిగా సైదులు నియామకం అయ్యారు. ఈ సందర్భంగా పెబ్బేరు కార్యాలయ బాధ్యతలను చంద్రమౌళి సైదులుకు అప్పగించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారిగా పెబ్బేరు మండల రైతుసోదరులకు ఎన్నో రకాలుగా సేవలను అందించానని ఆయన అన్నారు. ప్రభుత్వ బదిలీల లో భాగంగా వనపర్తి జిల్లా పెబ్బేరు మండల వ్యవసాయ అధికారి అయిన నేను పెబ్బేరు నుండి గద్వాల జిల్లా కు బదిలీ కావడం జరిగింది, దాదాపు 6 సంవత్సరాల పాటు పెబ్బేరు మండలం లో గల రైతులకు సేవలు అందించడం గర్వంగా భావిస్తున్నా. నేను పనిచేసిన ఈ కాలంలో నాకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉమ్మడి పెబ్బేరు మండలంతో ఏర్పడిన అనుబంధం మర్చిపోలేనిదని ఆయన అన్నారు.నాకు సహకరించినటువంటి రైతుసోదరులకు, గ్రామ పెద్దలకు,పత్రిక సోదరులకు, డీలర్లకు నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.


**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్, మద్దూరు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు **8008622757**